

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 07 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 08, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# ఎయిర్ ఇండిగో విమాన సంస్థకు.. విపత్తు !



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్







రూపాయి విలువ తగ్గిపోవడంతో సంస్థకు పెద్ద చిక్కు వచ్చి పడింది

850 హెయిర్ ఇండిగో విమానాలను ఒక్కసారిగా రద్దు చేసిన సంస్థ

దేశంలోని విమాన సంస్థలలో 64 శాతం అత్యంత విలువైన మార్కెట్ షేర్లను సొంతం చేసుకుంది

వారం రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఎయిర్ ఇండిగో ప్రయాణికులు

భారీ ప్రైవేట్ సంస్థ భారీగా నష్టపోతుంది

ప్రభుత్వ సంస్థలు అమ్ముడుపోతున్నాయి

ఆస్తుల నష్టమే వ్యవస్థలు నిలకడగా సాగకపోవడానికి కారణమా

జాడ పత్తాలేని కేంద్ర రవాణా శాఖ మంత్రి

దేశం ఎటు పోతుందో ఎవరికీ అంతు చిక్కడం లేదు

కేంద్ర ప్రభుత్వ సన్నిహితులు వ్యాపారంలో తెగ ఆస్తులు సంపాదిస్తున్నారు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఎయిర్ ఇండిగో విమాన సంస్థ ప్రయాణికులను ఒక్కసారిగా కష్టాల్లోనికి నెట్టేసిందని డాక్టర్ బరిగెల శివ అన్నారు.భారతదేశంలో అత్యంత ప్రధానమైన అత్యంత విలువైన ప్రైవేట్ విమాన సంస్థగా పేరుగాంచిన ఎయిర్ ఇండిగో విమాన సంస్థ దేశవ్యాప్తంగా 64 శాతం భారీ మార్కెట్ షేర్లతో సంస్థను నడిపిస్తుందన్నారు. 2005లో నిర్మాణమైన సంస్థ మొట్టమొదటిసారిగా 2006లో మొదటి విమానాన్ని ఎగురవేసిందన్నారు.సంస్థ నిర్మాణంలో వ్యవస్థాపకంగా కీలకపాత్ర వహించిన రాకేష్ సంగ్వాల్ 2005లో సంస్థ నిర్మాణం చేసినప్పుడు మేనేజింగ్ డైరెక్టర్ గా కొనసాగుతూ 13.5 శాతం వాటాతో 1,75,30,493,షేర్లు కలిగి ఉండగా 2022లో మేనేజింగ్ డైరెక్టర్ గా పదవి నుండి తప్పుకునే ముందు 4.53వాటా శాతంతో నష్టాన్ని చవిచూసి వైదొలిగినట్టుగా సంస్థ కొనసాగించబడుతున్న వివరాలు తెలియజేస్తున్నాయన్నారు.సంస్థ వ్యవస్థాపక నిర్మాణంలో మరో కీలక పారిశ్రామికవేత్త రాహుల్ భాటియా ప్రస్తుతం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు కొనసాగిస్తూ 8.1 బిలియన్ల ఆస్తులతో ప్రపంచవ్యాప్తంగా 420వ స్థానంలో అత్యంత ధనవంతుడిగా కొనసాగుతూ నిర్మాణంలో సుమారు 67,230 కోట్ల పెట్టుబడి ఆస్తులతో వ్యవస్థను నడిపిస్తూ ప్రపంచ దేశాల్లో ఎయిర్ ఇండిగో వ్యాపార సంస్థను బలాతి బలంగా స్థాపింపజేసినారని తెలియజేశారు.దేశవ్యాప్తంగా 64 శాతం బారి షేర్స్ మార్కెటింగ్ విలువ కలిగిన ఏకైక సంస్థగా ఎయిర్ ఇండిగో విమాన సంస్థ ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న సందర్భంలో ఒక్కసారిగా పిడుగు లాంటి వార్త వినాల్సి వస్తున్నందుకు ఎంతో విచారకరంగా ఉందన్నారు.ప్రపంచ దేశాల నుండి ఇండియాకు వచ్చే టూరిస్టులతో పాటు ఇండియా నుండి బయటి దేశాలకు వెళ్లే ఎన్ఆర్ఐలు వేలమంది ఆన్లైన్ ద్వారా సీట్స్ రిజర్వ్ చేసుకోగా ఎయిర్ ఇండిగో సంస్థ ఒక్కసారిగా 850 విమానాలను రద్దు చేస్తూ పిడుగు లాంటి వార్తను ప్రయాణికులపై రుద్దిందన్నారు.ఎయిర్ ఇండిగో విమానాశ్రయం చుట్టు పేరుకుపోయిన ప్రయాణికులు ప్రయాణికుల లగేజ్ లతో కూడిన

- మిగతా 2లో..

## రూ.610 కోట్ల రిఫండ్‌లు చెల్లించిన ఇండిగో

ఇండిగో సంక్షోభంపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం

ప్రయాణికులకు రూ. 610 కోట్లు వాపస్ చేసిన ఇండిగో

విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధిస్తూ ఉత్తర్వులు

రీషెడ్యూలింగ్ విమానాలకు అదనపు ఛార్జీలు రద్దు

క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న విమాన సేవలు

2

## నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క: సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం

హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం

యువతకు కొలువులు, రైతులకు దన్ను, మహిళలకు భరోసా ఇచ్చామన్న ముఖ్యమంత్రి

తెలంగాణను దేశ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ

గ్లోబల్ సమ్మిట్ తర్వాత తెలంగాణలో కొత్త లెక్క మొదలవుతుందని వ్యాఖ్య

2



## రాయపర్తి నిర్ణయం స్పష్టంగా ఉంది ఈసారి కాంగ్రెస్‌కే తీర్పు!

కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం రాయపర్తి మండలంలో ఊరూరా ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

2




## హైదరాబాద్‌లో మాదిగల హక్కుల కోసం మహా ర్యాలీ

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన "చలో హైదరాబాద్ మహా ర్యాలీ" ఘన విజయాన్ని సాధించింది. ఎల్‌బి స్టేడియంలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, లిబర్టీ మీదుగా ట్యాంక్ బండ్ వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ర్యాలీ మధ్యాహ్నం 3 గంటల వరకు నినాదాలతో,పోస్టర్లతో, పెద్ద సంఖ్యలో ప్రజలతో సాగింది. మాదిగల హక్కులు, ఉపాధి అవకాశాలు, భూముల పరిరక్షణ, కార్పొరేషన్ ఏర్పాటు వంటి కీలక అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని

- మిగతా 2లో..

## హైదరాబాదులో అమెరికా కాన్సులేట్ రోడ్డుకు డొనాల్డ్ ట్రంప్ పేరు

గ్లోబల్ సమ్మిట్ వేళ కీలక నిర్ణయాలు

హైదరాబాద్‌లో ట్రంప్, గూగుల్ పేర్లతో వీధులు

విప్రో, మైక్రోసాఫ్ట్ పేర్లపైనా భవిష్యత్తులో పరిశీలన

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ప్రభుత్వ ప్రకటన

రాష్ట్రాన్ని ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# హైదరాబాద్‌లో మాదిగల హక్కుల కోసం మహా ర్యాలీ

మొదటి పేజీ తరువాయి

ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా గచ్చిబౌలి LIDCAP భూముల్లోని 43 ఎకరాలలో ప్రభుత్వం IOCLకు 3.21 ఎకరాలను 33 సంవత్సరాల లీజుకు ఇవ్వడం మాదిగలపై అన్యాయం అని పేర్కొన్నారు. వెంటనే G.O Rt No. 137 రద్దు చేసి, ప్రతిపాదిత యూనిట్ మాల్‌లో 50 అంతస్తులలో 50% షేర్ మాదిగలకు కేటాయించాలని ర్యాలీ నిర్వాహకులు స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుత TGLIPC ను కార్పొరేషన్‌గా పునరుద్ధరించి చైర్మన్, డైరెక్టర్లు నియమించాలని, కార్పొరేషన్‌కు ?12,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత MD శ్రీనివాస్ నాయక్‌ను తొలగించాలని ర్యాలీలో బలమైన నినాదాలు వినిపించాయి. మాదిగలకు కేటాయించిన LIDCAP భూముల్లో పరిశ్రమలు స్థాపించి ఉపాధి, ఉద్యోగాల అవకాశాలు కల్పించాలని, తెలంగాణలో రెండు మెగా పార్కులు ఏర్పాటు చేసి ట్రైనింగ్ చేసిన మాస్టర్స్, ఆర్టిజన్స్, నిరుద్యోగ యువతకు అవకాశాలు ఇవ్వాలని కోరారు. భూములు ఆక్రమణలకు గురికాకుండా హైడ్రా తరహా ప్రత్యేక చట్టం తీసుకురావాలని నిర్వాహకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు చింత సాంబమూర్తి, డా. ఆరేపల్లి రాజేందర్, డాక్టర్ రాజమౌళి, ఎ. సాయిబాబ పాల్గొన్నారు. వారు మాదిగల ఆవశ్యక డిమాండ్లను మద్దతు తెలుపుతూ ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఈ ర్యాలీకి రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి, జనరల్ సెక్రెటరీ మొలుగు రాజు, వైస్ ప్రెసిడెంట్స్ హమీల్పూర్ రవీందర్, చిట్యాల మొగిలి, జన్నె కొండయ్య, ట్రెజరర్ బెజ్జంకి రాంబాబు, జాయింట్ సెక్రెటరీస్ ఓం ప్రకాష్, మడిపల్లి రమేష్, జాన్ దర్శనం, గుమ్మడి సతీష్ తదితరులు నాయకత్వం వహించారు. మిక్కీ టీం అధ్యక్షులు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు సత్తేంద్ర, సెక్రటరీ ప్రవీణ్ తదితరులు నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. వివిధ ఉమ్మడి జిల్లాల నుంచి వేల సంఖ్యలో మాస్టర్స్, ట్రైనింగ్ ఆర్టిజన్స్, యువత, మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు. మహిళలు మాత్రమే 200 మందికి పైగా పాల్గొనడం విశేషం. ర్యాలీ మొత్తం మాదిగల హక్కులకు మద్దతుగా నినాదాలతో మార్మోగింది.

# తెలంగాణ ఉద్యమకారులను ఆదుకునేదెన్నడు

**250 గజాల ఇంటి స్థలం తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమకారులకు ప్రభుత్వం కేటాయించాలి**

**హన్మకొండ జిల్లా జాగృతి అధ్యక్షుడు డాక్టర్ పర్లపల్లి, శ్రీశైలం**



**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేసినప్పటికి, యూనివర్సిటీల ను వేదికగా చేసుకొని అనేక పోరాటాలు చేస్తూ, అవసరం ఐన చోట విద్యార్థి ఉద్యమకారుల చెమటను, రక్తపుబోట్లను దారబోస్తూ, ఇంకా అవసరం అనుకున్న చోట కేసులపాలై జీవితాలను అంధకారంలో నెట్టివేయాబడ్డ విద్యార్థి ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెలబెట్టుకోవాలని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి ఆ భూమిలోకి వెళ్లి మాట్లాడటం జరిగింది. పలివెల్పుల గ్రామ శివారులో బర్రెంకలకుంటకు సంబందించిన ప్రభుత్వ భూమి 16 ఎకరాలు ఈ భూమి కొంతమేరకు కబ్జాకు గురి అయింది. కబ్జా దారుల నుండి ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని విద్యార్థి ఉద్యమకారులకు ఇవ్వాలి.. అదేవిదంగా కోమటిపెల్లి రైల్వే గెట్ దాటినా తర్వాత దేవన్న పేట్ గ్రామ శివారులో ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ భూమి బడ వ్యక్తుల చేతిలో కబ్జాకు గురి అయిన భూమిని కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ భూమి విద్యార్థి ఉద్యమకారులకు కేటాయించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెలబెట్టుకోవాలి. లేని పక్షంలో జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చెప్పినట్టు డిసెంబర్ 9 వరకు ప్రకటన రాకపోతే భూ పోరాటాలు చేసి జాగృతి జెండాలనుపాతి, జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలను పంచుతాము. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు మెరుగు రాధకృష్ణ, దయ్యాల నాగరాజు, మౌనిక, హన్మంతచారి,రత్నాకర్, పవన్, పున్నం తదితరులు పాల్గొన్నారు.


# ఫ్యామిలీ మ్యాన్ సీజన్-4పై క్లారిటీ ఇచ్చిన రాజ్ నిడిమోరు

ప్రముఖ వెబ్ సిరీస్ ‘ది ఫ్యామిలీ మ్యాన్’ మూడో సీజన్‌తో అద్భుతమైన స్పందన అందుకుంటున్న దర్శక ద్వయం రాజ్ నిడిమోరు, కృష్ణ డీకే.. 4వ సీజన్‌పై కీలక అప్‌డేట్ ఇచ్చారు. సీజన్ 3 ఒక ఉత్కంఠభరిత క్లైమాక్స్ తో ముగియడంతో, నాలుగో సీజన్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో, “మాకు ఒక పెద్ద ప్లాన్ ఉంది. ఇది కథ మధ్యలో ఒక పాజ్ మాత్రమే” అని రాజ్ నిడిమోరు స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా తర్వాతి సీజన్‌ను తీసుకురావాల్సి ఉంటుందని కృష్ణ డీకే అన్నారు. ‘ది ఫ్యామిలీ మ్యాన్ 3’లో హీరో శ్రీకాంత్ తివారీ (మనోజ్ బాజ్‌పేయ్) పాత్రకు ధీటుగా విలన్ రుక్మా (జైదీప్ అహ్లావత్) పాత్రను తీర్చిదిద్దిన విధానంపై దర్శకులు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సీజన్‌లో ప్రధాన సంఘర్షణ ఒక ‘ఫ్యామిలీ మ్యాన్’కు, అయిష్టంగా ఫ్యామిలీ మ్యాన్‌గా మారిన మరో వ్యక్తికి మధ్య జరుగుతుందని తెలిపారు. డ్రగ్ లార్డ్ అయిన రుక్మా, తన గర్ల్‌ఫ్రెండ్ మరణం తర్వాత అనుకోకుండా ఒక పిల్లాడికి తండ్రిగా మారాల్సి వస్తుంది. పీటీఐతో మాట్లాడుతూ, “రుక్మా తాను ఫ్యామిలీ మ్యాన్ అని అనుకోడు, ఆ బాధ్యతను ఇష్టపడడు. అది అతనిపై బలవంతంగా రుద్దబడుతుంది” అని రాజ్ వివరించారు. ఈ సీజన్‌లో ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి చర్చలకు సంబంధించిన మిస్టరీని ఛేదించే పనిలో శ్రీకాంత్ ఉంటాడు. అదే సమయంలో తన గర్ల్‌ఫ్రెండ్ మరణానికి శ్రీకాంతే కారణమని భావించిన రుక్మా, అతని కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటాడు. మొదటి సీజన్ 2019లో, రెండో సీజన్ 2021లో రాగా, మూడో సీజన్ కోసం ప్రేక్షకులు దాదాపు నాలుగేళ్లు ఎదురుచూడాల్సి వచ్చింది. ప్రస్తుతం ఈ సిరీస్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమ్ అవుతోంది.

# ఎయిర్ ఇండిగో.. విమాన సంస్థకు విపత్తు !

మొదటి పేజీ తరువాయి

సామాగ్రి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వాళ్లను సంస్థతో పాటు కేంద్ర ప్రభుత్వం కేంద్ర రవాణా శాఖ పట్టించుకోకపోవడంతో ఏకంగా ప్రపంచ విమానాశ్రయ సంస్థకు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం అన్నారు.సంస్థ సొంతంగా 430 విమానాలను కొనుగోలు చేసుకుని నడిపిస్తుండగా వాటితో పాటు మొత్తం2300 విమానాలను నడిపిస్తుందన్నారు.సంస్థ నిర్మాణంలో భాగంగా హాస్పిటాలిటీ, లాజిస్టిక్స్,టెక్నాలజీ, ఎయిర్లైన్ మేనేజ్మెంట్, పైలట్ శిక్షణ, హెయిర్ క్రాఫ్ట్, మొదలగు సంస్థలు నిర్మాణంలో భాగస్తులై ఉంటుండగా వాటిపై ఒక్కసారిగా ఆర్థిక సమస్య భారీ ఎత్తున తలెత్తడంతో ఏం చేయాలో తోచక 850 విమానాలను ఒకసారి రద్దు పరచినట్లు సంస్థ ప్రకటించింది అన్నారు.ఇంతటి తీవ్ర నష్టం వాటిల్లడానికి దేశంలో జరుగుతున్న ఆర్థిక సంక్షోభమే ప్రధాన కారణంగా భావించాల్సి వస్తుండగా ముఖ్యంగా దేశంలో రూపాయి విలువ దిగజారిపోవడంతో సంస్థపై ఒక్కసారిగా ఆర్థిక భారం పడిందని దానిని తట్టుకోలేక సంస్థతీవ్రమైన నష్టాల్లోనికి పోయే క్రమంలో ఒక్కసారిగా 850 విమానాలను రద్దు చేయాల్సి వచ్చింది అన్నారు.ఇలాంటి భారీ ప్రైవేట్ సంస్థలు భారీగా నష్టపోతుండడం దేశంలో మొట్టమొదటిసారిగా చూస్తున్నామన్నారు.ఒకవైపు ప్రభుత్వ సంస్థలు అమ్ముడుపోతుండగా మరోవైపు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్మించబడిన భారీ ప్రైవేట్ సంస్థలు ఆర్థిక లోపాల ప్రభావంతో కుప్పకూలిగిపోతున్నాయని దేశవ్యాప్తంగా ప్రభుత్వానికి సన్నిహితంగా ఉంటున్న పారిశ్రామికవేత్తలు వాళ్లకు చెందిన వ్యాపారాలు కష్ట కాలమైన కరోణాలో కూడా230 శాతం పైగా అంబానీ మార్కెట్ షేర్లు, 750 కి పైగా అథాని మార్కెట్ షేర్లు లాభాలు చేకూర్చబడినయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.వాటితోపాటు దేశవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాన్ని ఆకాశమంత పెంచిన నోట్ల రద్దు సందర్భంలో భారత దేశ ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నమైపోయి బ్యాంకులు సైతం వ్యాపారాలు చేసి స్థాయికి దిగజారిపోయాయన్నారు.నాటి ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై దినదినం భారాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన ప్రైవేట్ రంగానికి చెందిన పారిశ్రామిక సంస్థలు అభివృద్ధి పథంలో దూసుకుపోతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకమైన సంస్థలు అప్పుల పాలవుతూ దివాలా తీస్తూ మూసి వేయబడే పరిస్థితికి దిగజారిపోతున్నాయన్నారు.ప్రపంచ దేశాలలో ఎయిర్ ఇండిగో సంస్థ ఒక్కసారిగా ప్రయాణికులపై తీవ్రమైన నష్టాన్ని కల్పించడంతోపాటు ప్రయాణ సౌకర్యాలను దెబ్బతీయడంతో సంస్థ ఉనికి మొత్తం పూర్తిగా దిగజారిపోయిందని గుర్తు చేశారు.ప్రయాణికులను ఆదుకోవాల్సిన కేంద్ర రవాణా శాఖ మంత్రి ఇప్పటివరకు ఇంత పెద్ద ఉదాంతంపై స్పందించకపోవడం దుర్మార్గమన్నారు.దేశ ప్రజలపై గౌరవం లేని మంత్రిగా కొనసాగుతూ దేశ ప్రజలకు ప్రపంచ దేశాలకు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఎలాంటి సమాధానం చెప్తారోఎదురుచూస్తున్న పరిస్థితుల్లో ఎందుకు మౌనం వహిస్తున్నారో ఎవరికి అంత పట్టడం లేదన్నారు.దీనితోపాటు దేశంలో కాలుష్యం అత్యధిక స్థాయిలో పెరిగిపోతుండగా పర్యావరణ శాఖ మంత్రి మానవ్రతంలో ఉన్నట్లుగా తెలుస్తుంది అన్నారు.దేశవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభానికి విపత్తును సృష్టిస్తున్న విషయంలో భాగంగా రూపాయి విలువ క్షీణిస్తున్న సందర్భంలో దేశ ఆర్థిక మంత్రి తీవ్రమైన మౌనవ్రతంలో ఉన్నట్లుగా దేశ ప్రజలు భావిస్తున్నారన్నారు.ప్రస్తుతం ఎయిర్ ఇండిగో సంస్థ ఇంతలా నష్టపోయి దిగజారి పోవడానికి రూపాయి విలువ పడిపోవడమే ప్రధాన కారణం కావడంతోపాటు సంస్థ మార్కెట్ విలువలు ఒక్కసారిగా తగ్గిపోవడం వల్ల సంస్థపై పెనుబారం పడినట్లుగా భావించడమైనది అన్నారు. ప్రస్తుతం దేశాన్ని కుదిపేస్తున్న అన్ని సమస్యల్లో ప్రధానమైన సమస్యగా ఎయిర్ ఇండిగో విమానాల రద్దు దేశంలోని ప్రముఖులతో పాటు అన్ని రంగాలకు చెందిన వ్యక్తులపై తీవ్రమైన కష్టాలను తెచ్చిపెట్టిందని ప్రపంచ ఎయిర్ సంస్థ హక్కులను ఉల్లంఘిస్తూ ప్రయాణికుల రవాణా సౌకర్యాలకు టికెట్ల రూపంలో భారీ సొమ్మును తీసుకొని మధ్యస్థంగా విమానాలను రద్దు చేయడం తీవ్రమైన తప్పుగా భావిస్తూ సంస్థపై సంస్థ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు.అన్నిటికన్నా ప్రధానంగా ఇంధనం లోపమే విమానాల రద్దుకు కారణమని దేశవ్యాప్తంగా ప్రచారం సాగుతుండగా విమాన పైలట్ శిక్షణలో భాగంగా ఎన్ని విమానాలు ఉపయోగకరంలో ఉన్నాయో ఎన్ని విమానాలు నిరూపకరంలో ఉన్నాయో సంస్థ పసిగట్టాల్సిన అవసరం తప్పకుండా ఉందన్నారు.అసలే ఇంధనం లోపాలతో విమానాలు కుప్పకూలితుండగా ఒకరకంగా ప్రయాణాల రవాణా సౌకర్యాల నిరాకరణ కన్నా ప్రాణాల రక్షణతో సంస్థ ఇంధన లోపాలను పసిగట్టిందని దేశ ప్రజలకు ప్రపంచ దేశాలకు గుర్తు చేశారు.ప్రయాణం ఇప్పుడు కాకపోతే మరొకసారి చేసుకోవచ్చు గానీ ప్రాణం పోతే తిరిగిరాదనేది దేశవ్యాప్తంగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రయాణికులకు ప్రయాణ సౌకర్యాలకు ఆటంకాలు కలిగించకుండా తక్షణ కర్తవ్యంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎయిర్ ఇండిగో సంస్థ ఉన్నపాటుగా ప్రత్యమ్నాయ మార్గాలను ఏర్పరిచి ప్రయాణికులకు సహాయపడాలని అదే క్రమంలో ప్రయాణికుల నుండి తీసుకోబడిన సొమ్మును తిరిగి భేషరతుగా చెల్లించాలని చెప్పారు.



# రాయపర్తి నిర్ణయం స్పష్టంగా ఉంది ఈసారి కాంగ్రెస్‌కే తీర్పు!

**కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం రాయపర్తి మండలంలో ఊరూరా ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**

రాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో రాయపర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం వేగం అందుకుంది. ఈ నేపథ్యంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి శనివారం రోజు తిరుమలయపల్లి,జేతురాం తండా,రాగన్నగూడెం,గణేష్ కుంటా తండా,మహబూబ్నగర్ గ్రామాల్లో పర్యటిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. తిరుమలయపల్లి గ్రామంలో ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు.గ్రామ ప్రగతికి పనిచేయగల నిబద్ధత కలిగిన నాయకులు కాంగ్రెస్ అభ్యర్థులేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంలోనే బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకీ ఎమ్మెల్యే గారి సమక్షంలో పార్టీ కండువా మార్చుకున్నారు. తరువాత జేతురాం తండా మరియు రాగన్నగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రచార సభల్లో మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, తండా%-%గూడెం ప్రాంతాల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామాలకు శాశ్వత అభివృద్ధి తీసుకురావాలని ఆమె ప్రజలను కోరారు. తదుపరి గణేశకుంటా తండా మరియు మహబూబ్నగర్ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను శ్రద్ధగా విని స్పందించారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అవకాశమిస్తే అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచార యాత్రలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాలు,యువజన శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజలు ఇస్తున్న మద్దతు పట్ల పార్టీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.



# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి

**సాయంత్రం 6 గంటలకు బీదర్ అంబేద్కర్ సర్కిల్‌లో “బుద్ధ భారత్ నిర్మాణ్ సంకల్ప సమావేశం” గౌరవనీయ భంటే వరజ్యోతి హాజరు**

**బీదర్ జిల్లా (కర్ణాటక), జై భీమ్ న్యూస్ :**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సాయంత్రం 6 గంటలకు బీదర్ అంబేద్కర్ సర్కిల్‌లో “బుద్ధ భారత్ నిర్మాణ్ సంకల్ప సమావేశం” జరిగింది. ఈ సందర్భంగా గౌరవనీయ భంటే వరజ్యోతి హాజరయ్యారు.కర్ణాటక ప్రభుత్వఅటవీ పర్యావరణం మరియు జీవశాస్త్రం మరియు బీదర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఈశ్వర్ ఖండ్రే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, బుద్ధ భారత్ నిర్మాణ్ శాస్త్రీయ ఆలోచన, విద్య, ఆరోగ్యం మరియు సర్వతోముఖాభివృద్ధికి ప్రతీక అని అన్నారు. నేడు ప్రపంచం అంబేద్కర్‌ను గుర్తించి గౌరవిస్తోంది, అంటే ఆయన ఆలోచన మరియు ఆయన సంపాదించిన జ్ఞానం అని ఆయన ఆధ్యాత్మికంగా చెప్పారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు హజ్ మంత్రి రహీం ఖాన్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప పండితుడు మరియు మాతృహృదయం కలిగిన వ్యక్తి అని, రాజ్యాంగాన్ని రాసే అవకాశం వచ్చినప్పుడు దిగువ వర్గాలు జీవితాంతం బాధ మరియు బాధను ఇచ్చినప్పటికీ, అందరికీ సమాన అవకాశాలను ఇచ్చారని ఆయన అన్నారు. ప్రధాన వక్తగా వచ్చిన ఆలోచనాపరురాలు మరియు మహిళా కార్యకర్త కె. నీల, అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగాన్ని అధికారాన్ని చేజిక్కించుకోవడానికి, రాజ్యాంగాన్నే మార్చడానికి ఉపయోగించుకుంటున్నారని, రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా దీనిని తయారు చేస్తున్నారని, అది హిందూ రాష్ట్రాన్ని సృష్టిస్తుందని ఆయన తీవ్రంగా ఖండించారు.. ఆర్ఎస్ఎస్ నైతికత ఉంటే, వారు నమోదు చేసుకుని దాని గురించి వివరణ ఇవ్వనివ్వండి అని ఆమె కోరారు. ప్రపంచంలో భిన్నత్వంలో ఏకత్వం ఉన్న ఏకైక దేశం భారతదేశం. అందరికీ సమానత్వం ఇచ్చిన రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత. మాజీ మంత్రి బండెప్ప ఖాషెంపూర్ మాట్లాడుతూ, సిద్ధరామయ్య ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారం ఎస్సీ/ఎస్టీలకు గ్రాంట్లను సరిగ్గా అందిస్తేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అంబేద్కర్ చదువుకునేటప్పుడు ప్రాథమిక మౌలిక సదుపాయాలు లేవు, కానీ నేడు ఆయన ప్రపంచ ప్రఖ్యాత పండితుడు అయితే, అందరికీ అన్ని అవకాశాలు మరియు సౌకర్యాలు ఉన్నాయి, కానీ లక్ష్యం మరియు దృఢ సంకల్పం లేకపోవడం వల్ల వారు వెనుకబడిపోతున్నారు. మత్స్య అభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు మాలా నారాయణరావు మాట్లాడుతూ, అంబేద్కర్ కారణంగానే నేను నేడు రాజకీయంగా ఎదగగలిగానని అన్నారు. దేశంలోని ప్రతి స్త్రీ బాబాసాహెబ్ అంబేద్కర్ రూన్‌లో ఉంది. బీదర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధ్యక్షుడు బసవరాజ్ జాబశెట్టి, హామీ పథకం జిల్లా అధ్యక్షురాలు అమృత చిమ్‌కోడ్, ఈ సందర్భంగా పాల్గొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నిర్వాహక కమిటీ అధ్యక్షుడు రమేష్ డాకులగి అధ్యక్షత వహించి బుద్ధ భారత్ నిర్మ సంకల్ప సదస్సు గురించి మాట్లాడారు.వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ గోరానాల్కర్ చేసి మాట్లాడారు,సలహా కమిటీ సభ్యుడు అనిల్‌కుమార్ బెల్దార ఆశాభావం వ్యక్తం చేశారు. గౌరవాధ్యక్షుడు ప్రకాష్ మాలగే, ప్రధాన కార్యదర్శి శివకుమార్ నీలికట్టి, సాయి షిండే, సలహా కమిటీ సభ్యులు బాబూరావు పాశ్వాన్, శ్రీపతరావు దీనె, డాక్టర్ కాశీనాథ్ చెల్వ, దశరథ గురు, బక్కప్ప దండిన్, అంబదాస గైక్వాడ్ అశోక్ మాలగే, నాయకులు ఆనంద్ దేవప్ప, ఎండీ అసిఫోద్దీన్, సుమంత్సీ కట్టింబి, సుమంత్స్ ప్రెసిడెంట్ వి. గౌతమ, విజయదశమి గున్నల్లికర్, ఇందుమతి సాగర్, రంజిత జైనర్, రాజ్ కుమార్ బ్యానర్, ప్రదీపా నటేకర్, సందీప్ కాంటే, మారుతి కాంతి, రమేష్ సాగర్, బాబూరవ మితారే, సతీష్ లక్ష్మీ, సునీల్ సంగం, రాజ్ కుమార్ శేరికర, ప్రకాష్ రావణ పుట్టరాజ దినే తదితరులు పాల్గొన్నారు.







# బీసీల ఆత్మగౌరవానికి ఆత్మహితుడు సాయి ఈశ్వర చారి





**చారి నీ ప్రాణత్యాగం ముక్కోటి బీసీలను కన్నీరు పెట్టిస్తుంది**
**ప్రభుత్వం మొండి వైఖరిపై విరుచుకుపడుతున్న బీసీ ఐక్యవేదిక ప్రతినిధులు**
**రాజకీయ పార్టీలను పక్కన పెట్టండి**
**బీసీల హక్కుల రక్షణ కోసం ముందుకు సాగండి**
**సాయి ఈశ్వర చారి ప్రాణత్యాగం సాక్షిగా బీసీల హక్కులు కాపాడుకుంటాం**
**సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభతో ఘన నివాళి**

**హనుమకొండ జై భీమ్ న్యూస్:-**

తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ ప్రజా రౌండ్ టేబుల్ సమావేశం హనంకొండలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరిగింది. సాయిశ్వర చారి గారి చిత్రపటానికి ప్రొఫెసర్ వెంకటనారాయణ ప్రొఫెసర్ సారంగపాణి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధీర్ , మాజీ తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, తెలంగాణ బీసీ మహాసేన రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్ , కోకన్వీనర్ గొల్లపల్లి వీరస్వామి, బీసీ ఉద్యోగ సంఘాల అసోసియేషన్ కన్వీనర్ బుసిగొండ ఓంకార్, బీసీ సంఘాల నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బుట్టి శ్యామ్, అడ్వకేట్ వివేక్, వేణుమాధవ్, సుధీర్, రామారావు, టిఆర్పి పార్టీ వరంగల్ అధ్యక్షుడు సంపత్ పటేల్ , రామారావు, స్వర్ణకారుల జిల్లా అధ్యక్షుడు పానుగంటి శ్రీధర్, మైనార్టీ నాయకులు నయీమ్, అంజద్ మీర్జా , కత్తరశాల దామోదర్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ప్రొఫెసర్ వీరస్వామి, డాక్టర్ కూరపాటి రమేష్ ప్రొఫెసర్ రాములు, మల్లేశం, తదితరులు సాయి ఈశ్వర చారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పిస్తూ భవిష్యత్తులో బీసీలకు రాజ్యాధికారం సాధించి వారికి నివాళులర్పిస్తామని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి బీసీకి ఓటు వేసి అత్యధిక స్థానాలు సాధించి సాయి ఈశ్వర చారి గారికి ఆ గెలుపును నివాళులుగా ఇద్దామని తీర్మానించారు, పార్లమెంటు శీతాకాల సమావేశంలో బీసీ బిల్లును ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ప్రైవేట్ బిల్లునున్న ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్లను సాధించాలని రాజ్యాంగ సవరణ ద్వారా షెడ్యూల్ తొమ్మిదిలో అమర్చి రాజ్యాంగబద్ధంగా బీసీలకు హక్కులను సాధించే విధంగా పోరాటం ముందుకు సాగాలని త్వరలో 500 మందితో క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తామని సభ ఉమ్మడిగా ప్రతిపాదించింది. వివిధ రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీ ఎంపీలను మంత్రులను ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను రాజీనామా చేసి ప్రత్యక్ష బీసీ ఉద్యమాలకు వచ్చి బీసీ హక్కులను సాధించాలని డిమాండ్ చేయడం జరిగింది. అందరూ కలిసికట్టుగా ఉంటేనే బీసీ ఉద్యమం ముందుకు సాగుతుందని మనం కోరుకున్న లక్ష్యాన్ని చేదించవచ్చని పలువురు మేధావుల అభిప్రాయపడ్డారు పార్టీ విధివిధానాలు ఏది ఉన్నప్పటికీ కూడా తాను బీసీల కోసం ముందు ఉంటానని దాస్యం వినయ్ భాస్కర్ చెప్పడం జరిగింది, మేధావులు త్వరలో రాష్ట్రవ్యాప్త కార్యాచరణతో ఢిల్లీ మెడల్వంచైనా బీసీలకు రావాల్సినటువంటి రాజ్యాంగబద్ధమైన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు త్వరలో ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసుకొని భవిష్యత్తు కార్యాచరణను రూపొందిద్దామని పిలిపించాను ఈ కార్యక్రమంలో అనిశెట్టి సాయి తేజ, జూగంటి రవీందర్, నలుబాల రవి కుమార్, నలుబోల సంజయ్, వివైపి జిల్లా అధ్యక్షుడు నారాయణగిరి రాజు, కేడల ప్రసాద్, రాసూరి రాజేష్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో అమెరికా కాన్సులేట్ రోడ్డుకు డొనాల్డ్ ట్రంప్ పేరు

**గ్లోబల్ సమ్మిట్ వేళ కీలక నిర్ణయాలు**
**హైదరాబాద్‌లో ట్రంప్, గూగుల్ పేర్లతో వీధులు**
**విప్రో, మైక్రోసాఫ్ట్ పేర్లపైనా భవిష్యత్తులో పరిశీలన**
**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ప్రభుత్వ ప్రకటన**
**రాష్ట్రాన్ని ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే వ్యూహంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదనలు చేసింది. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి వెళ్లే రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని ఆదివారం నిర్ణయించింది. ఈ రహదారిని ఇకపై 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా పిలవనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రతిపాదన గురించి కేంద్ర విదేశాంగ శాఖకు, అమెరికా రాయబార కార్యాలయానికి త్వరలోనే లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నిర్ణయంతో పాటు మరికొన్ని కీలక రహదారులకు కూడా ప్రముఖుల, సంస్థల పేర్లను ఖరారు చేశారు. రావిర్యాల వద్ద నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును, ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డును కలిపే గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మభూషణ్ రతన్ టాటా పేరు పెట్టనున్నారు. ఇప్పటికే రవిర్యాల వద్ద ఉన్న ఇంటర్‌ఛేంజ్‌కు 'టాటా ఇంటర్‌ఛేంజ్' అని పేరు ఉన్న విషయం తెలిసిందే. అదేవిధంగా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో గూగుల్ నిర్మిస్తున్న భారీ క్యాంపస్ సమీపంలోని రహదారికి 'గూగుల్ స్ట్రీట్' అని నామకరణం చేయనున్నారు. గత నెలలో ఢిల్లీలో జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్నర్‌షిప్ ఫోరమ్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ముఖ్యమైన రోడ్లకు ప్రపంచస్థాయి కార్పొరేషన్ల పేర్లు పెడతామని ప్రకటించారు. దానికి అనుగుణంగానే ఈ నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తులో 'మైక్రోసాఫ్ట్ రోడ్', 'విప్రో జంక్షన్' వంటి పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. సోమవారం నుంచి హైదరాబాద్ సమీపంలో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ముందు ఈ ప్రకటనలు వెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 44 దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది.

# రూ.610 కోట్ల రిఫండ్‌లు చెల్లించిన ఇండిగో

**ఇండిగో సంక్షోభంపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం**
**ప్రయాణికులకు రూ. 610 కోట్లు వాపస్ చేసిన ఇండిగో**
**విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధిస్తూ ఉత్తర్వులు**
**రీషెడ్యూలింగ్ విమానాలకు అదనపు ఛార్జీలు రద్దు**
**క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న విమాన సేవలు**

**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

విమానయాన సంస్థ ఇండిగో ఎదుర్కొంటున్న కార్యకలాపాల సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కఠినంగా వ్యవహరించింది. రద్దయిన లేదా తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు చెల్లించాల్సిన రిఫండ్‌లను ఆదివారం రాత్రి 8 గంటలలోపు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాల మేరకు ఇండిగో ఇప్పటివరకు సుమారు రూ. 610 కోట్లను ప్రయాణికులకు రిఫండ్ చేసినట్లు మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. విమానాల రద్దు కారణంగా తమ ప్రయాణాలను రీషెడ్యూల్ చేసుకునే వారి నుంచి ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రయాణికులకు తక్షణమే సహాయం అందించేందుకు, రిఫండ్, రీబుకింగ్ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు ప్రత్యేక సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ప్రభుత్వ జోక్యంతో ఇండిగో పనితీరు క్రమంగా మెరుగుపడుతోందని, విమానాల షెడ్యూల్స్ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. శుక్రవారం 706 విమానాలు నడపగా, శనివారానికి ఆ సంఖ్య 1,565కు పెరిగింది. ఆదివారం చివరి నాటికి 1,650కి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇతర దేశీయ విమానయాన సంస్థల కార్యకలాపాలు సజావుగా పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని తెలిపింది. ఇండిగో విమానాల రద్దుతో పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు అమాంతం పెరగడంతో, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ధరలపై పరిమితి విధించింది. ఈ చర్యతో ప్రభావిత మార్గాల్లో ఛార్జీలు అదుపులోకి వచ్చాయని పేర్కొంది. అదేవిధంగా, ప్రయాణికుల నుంచి వేరుపడిన లగేజీని 48 గంటల్లోగా గుర్తించి అందజేయాలని ఆదేశించగా, శనివారం నాటికి 3,000 బ్యాగులను ఇండిగో డెలివరీ చేసింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు సహా ప్రధాన విమానాశ్రయాల్లో పరిస్థితులు సాధారణంగా ఉన్నాయని, కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్లు ధృవీకరించారు. ప్రభుత్వ వేగవంతమైన చర్యలతో దేశవ్యాప్తంగా విమానయాన కార్యకలాపాలు వేగంగా స్థిరపడుతున్నాయని, పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది.

# మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్...

## ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష

**డిసెంబర్ 13న రేవంత్ రెడ్డి టీంతో లియోనెల్ మెస్సీ మ్యాచ్**
**ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష**
**మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత.. అభిమానులకు ప్రత్యేక సూచనలు**
**'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా మెస్సీని నియమించే అవకాశం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర వీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. 'తెలంగాణ రైజింగ్' వేడుకల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మెస్సీ స్వయంగా ఆసక్తి చూపారని భట్టి పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌తో పాటు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమానికి మెస్సీని గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. క్రీడలు, పర్యాటకం, పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ఈ మ్యాచ్ కేవలం స్నేహపూర్వకమైనదే కాదని, ఒక సామాజిక లక్ష్యం కోసం మెస్సీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'రేవంత్ రెడ్డి 9 వర్సెస్ లియోనెల్ మెస్సీ 10' పేరుతో జరిగే ఈ మ్యాచ్‌లో సీఎం జెర్సీ నంబర్ 9 ధరించనుండగా, మెస్సీ తన ఫేమస్ జెర్సీ నంబర్ 10తో బరిలోకి దిగనున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులకు సీఎం జట్టులో ఆడే అవకాశం కల్పించనున్నారు.

# దారిద్య్ర రేఖకి దిగువగా ఉన్న ప్రతి పేదవాడి సమస్యను పరిష్కరించాలి

**పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం మంద సంపత్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**



**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

ఈరోజు 31 వ డివిజన్ లో దీన్ దయాల్ నగర్ లో నివసిస్తున్న ప్రజల, ప్రజాస్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వే ఉద్దేశించి మంద సంపత్ మాట్లాడుతూ58, 59, జీవో ప్రకారం గతతెలంగాణ ప్రభుత్వ అధికారంలో ఉన్నప్పుడు అనేకసార్లు దరఖాస్తులు చేసుకున్న ఎన్నికలకి ముందు పేదల కాలనీలు అన్నింటిని మీ సేవల ద్వారా ఆన్లైన్ చేసుకొని ఉండడం చేత ఆయా ప్రాంతాలలో ఉన్న కొంతమందికి మాత్రమే 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వడం జరిగింది అలాగే ప్రజలందరూ ఇంటి పన్ను కరెంటు బిల్లు మేము చెల్లిస్తాము మాకు అభివృద్ధి చేయండి అని ప్రతి పన్నులను 30 సంవత్సరాలుగా చెల్లిస్తా ఉన్న ఇంటి నెంబర్ హెూల్డర్ పేరుతో ఉండడం చేత తన సొంత ఇల్లు అనే భావన లేకుండా నివసించే పరిస్థితులను కూడా అనేకసార్లు విన్నవించుకోవడం జరిగింది అయినప్పటికీ ఇప్పటికీ దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి పూర్తిస్థాయిలో పట్టా సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడం అలాగే హౌస్ హెూల్డర్ పేరుని ఇంటి యజమాని పేరుతో ఇవ్వకపోవడం అలాగే స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యల్ని ఇప్పటివరకు ఈ పరిష్కారానికి చూపకపోవడం సరైనది కాదు అని ఆయన అన్నారు అలాగే ఇప్పటికైనా రోజువారి కూలీలుగా రెక్క ఆడితే, డొక్కా ఆడని, పేద ప్రజలు కనీస నిత్యవసర కూరగాయలు కొనలేని పరిస్థితులలో హార్దిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రజలకి సుపరిపాలన అందిస్తా అని చెపుతున్న పాలక వర్గాలు ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో పేదవాడి జీవనోపాధి మీద సరైన అంచనా వేయకపోవడం సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ప్రజలు అనేక రకాలుగా ప్రభుత్వాల వైఫల్యాలని విమర్శించే స్థాయిలో పరిపాలన కొనసాగుతుందని ఈ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కారం చేయాలని పరిష్కారం చేయని ఎడల భవిష్యత్తులో ఆందోళన, పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దూడపాక రాజేందర్, శాఖ కార్యదర్శి నేత గాని భారతి, డివిజన్ నాయకులు మాదారపు లలిత, మేడం సరోజన, గొల్లెన రాజమ్మ, పొదిళ్ల పద్మ, సిద్దుల స్వరూప, ఎండి అఫ్జల్ బి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమం కోసం ముందుండి పోరాడుతాను

**రాజుల కొత్తపల్లికి చెందిన వరిపల్లి అనిల్**
**సమస్యల కోసం ఎప్పుడూ ముందుండే నాయకత్వం**

**వరంగల్ రూరల్ జై భీమ్ న్యూస్:-**




బీసీ వర్గాల హక్కుల కోసం ఘాటుగా గళమెత్తిన రాష్ట్ర స్థాయి నాయకుడిగా గుర్తింపు నెల్లికుదురు మండలం, రాజులకొత్తపల్లి గ్రామం పేరు వినగానే గుర్తొచ్చే వ్యక్తిలో వరిపల్లి అనిల్ ముందుంటారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చినా అసాధారణ సేవలతో ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న ఆయన, గ్రామంలో ఏ సమస్య వచ్చినా మొదట చేరుకుని చివరివరకు నిలబడే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. అనిల్ ప్రత్యేకత ఏమిటంటే గ్రామంలో నీటి సమస్యైనా, యువతకు సంబంధించిన అభ్యర్థనలైనా, వృద్ధుల కష్టాలైనా, ప్రభుత్వ కార్యక్రమాల అవగాహనైనా%ొ% ఏ అంశమైనా "నేనున్నా%ొ% ముందుంటా" అన్న ఒకే మాటతో ప్రజలకు ధైర్యం చెప్పడం. సమస్య ఎక్కడ ఉత్పన్నమైతే అక్కడే ప్రత్యక్షమై పరిష్కారం దిశగా కృషి చేయడంలో ఆయనకు ప్రత్యేకమైన ప్రజాదరణ లభించింది. బీసీ వర్గాల కోసం బలమైన వాదిగా ఎదిగిన అనిల్, టీఆర్పి పార్టీలో రాష్ట్ర యువ నాయకుడిగా వ్యవహరిస్తూ, వర్గాల అభివృద్ధి %-% హక్కుల పరిరక్షణ %-% అవకాశాల విస్తరణ వంటి అంశాలపై ఎప్పుడూ నిస్సంకోచంగా గళమెత్తారు. గ్రామస్థాయిలో మాత్రమే కాదు, మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ బీసీ వర్గాల సమస్యలను ధైర్యంగా ముందుకు తీసుకెళ్లడం ఆయన నాయకత్వ తీరు ప్రజల్లో మరింత విశ్వాసం కలిగిస్తోంది.గ్రామంలో విభిన్న తరాల వారు అనిల్‌ను ఒకే స్వరంతో గుర్తించేది "ఏ పని చెప్పినా వెనక్కి తగ్గడు%ొ% ఏ కష్టం వచ్చినా పక్కనే నిలుస్తాడు%ొ% మన అనిల్ అంటే నమ్మకమే." సేవను బాధ్యతగా భావించే అనిల్, రాజకీయ హెూదాకంటే ప్రజా సమస్యలను ముందు పెట్టే నాయకుడిగా రాజులకొత్తపల్లిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన నడుస్తున్న తీరు, గ్రామ ప్రజల పట్ల చూపిస్తున్న అంకితభావం ఇప్పుడు అక్కడి యువతకు స్ఫూర్తిగా మారింది.

# నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్‌లో ప్రజలకు సందేశం ఇచ్చారు. యువతకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీ-బోనస్, మహిళలకు ఉచిత బస్సు-ఆర్థిక భరోసా అందించాం. ఎస్సీ వర్గీకరణ, కులగణన, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ?500 గ్యాస్ వంటి సంక్షేమ పథకాలు అమలు. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కూళ్లకు శంకుస్థాపన తెలంగాణను దేశ గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దే లక్ష్యం. 2047 నాటికి రాష్ట్ర భవిష్యత్తు కోసం విజన్ డాక్యుమెంట్ సిద్ధం. "నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క మొదలవుతుంది. TelanganaRisingకు తిరుగు లేదు" అంటూ సందేశాన్ని ముగించారు. సోమవారం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## లివర్, బ్లడ్‌ని క్లీన్ చేసే జ్యూస్ ఇదే?



మనకు లభించే కొన్ని కూరగాయలతో తయారు చేసే జ్యూస్ లను తాగడం వల్ల మంచి ఆరోగ్యాన్ని పొందడంతో పాటు బరువు కూడా ఈజీగా తగ్గొచ్చు. వెజిటబుల్ జ్యూస్ ల ఉపయోగ గురించి ఇప్పటి దాకా మనం చాలానే తెలుసుకున్నాం.ఇక ఇప్పుడు మరో వెజిటబుల్ జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటి ఇంకా దానిని ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.బీట్ రూట్ ను ఉపయోగించి చేసే ఈ జ్యూస్ ను తాగడం వల్ల కాలేయంలో పేరుకున్న మలినాలు ఈజీగా తొలగిపోయి.. కాలేయం బాగా శుభ్రమవుతుంది. అలాగే రక్తనాళాల్లో పేరుకున్న వ్యర్థాలు తొలగిపోయి.. రక్తం బాగా శుభ్ర పడుతుంది. ఇంకా అలాగే కంటి చూపు మెరుగుపడుతుంది. హిమోగ్లోబిన్ పెరిగి రక్తహీనత సమస్య కూడా ఈజీగా తగ్గుతుంది. మన శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా ఈజీగా అదుపులో ఉంటాయి.అలాగే మన శరీరానికి కావలసిన పోషకాలన్నీ కూడా అందుతాయి. ఇంకా బీపీ కూడా కంట్రోల్ లో ఉంటుంది. శరీరంలోని మలినాలు, విష పదార్థాలు ఈజీగా తొలగిపోయి.. శరీరం బాగా శుభ్రపడుతుంది. ఇక ఈ జ్యూస్ ను తయారు చేసుకునేందురు బీట్ రూట్, క్యారెట్, గుప్పెడు కొత్తిమీర, 2 ఇంచుల అల్లం ఇంకా ఒక టమాట తీసుకోవాలి. బీట్ రూట్ పై చెక్కు తీసి దానిని ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇంకా అలాగే క్యారెట్, టమాటా, అల్లంను ముక్కలుగా తరిగి.. మిక్సీ జార్ లో వేసి అర టీ గ్లాస్ నీళ్లుపోసుకొని గ్రైండ్ చేసుకోవాలి. అలాగే కొద్దిగా కొత్తిమీర వేసి మరో అర టీ గ్లాస్ నీళ్లుపోసి మిక్సీ పట్టుకోవాలి. ఇక ఆ తరువాత ఈ మిశ్రమాన్ని గ్లాస్ లోకి వడకట్టి జ్యూస్ ను తాగాలి.జ్యూస్ లో కొద్దిగా నిమ్మరసం, ఒక స్పూన్ తేనె కూడా కలుపుకుని తాగవచ్చు. ఉదయాన్నే ఈ జ్యూస్ తాగితే కాలేయం శుభ్రం అవ్వడంతో పాటు బరువు కూడా ఈజీగా తగ్గవచ్చు. చర్మం కూడా కాంతివంతంగా ఇంకా అందంగా తయారవుతుంది.అలాగే శరీరంలో ఫ్రీ రాడికల్స్ పోయి క్యాన్సర్ వంటి ప్రాణాంతక సమస్యల బారిన పడకుండా కూడా ఉంటాం.

## గుండె జబ్బులని దూరంగా ఉంచే ఆహారాలు..?



గుండె జబ్బులని దూరంగా ఉంచే ఆహారాలు ఇవే ?ప్రస్తుత కాలంలో గుండెకు సంబంధించిన వ్యాధులతో చాలా మంది చాలా రకాలుగా బాధపడుతున్నారు. జీవనశైలి, తీసుకునే ఆహారం, టెన్షన్ ఇంకా ఉద్యోగంలో ఒత్తిడి వంటి కారణాల వల్ల మనిషికి గుండెకు సంబంధించిన వ్యాధులు చాలా ఎక్కువ అవుతున్నాయి. ఆరోగ్యకరమైన ఆహారం, శరీరానికి అనువైన వ్యాయామం ఇంకా దురవాట్లకు దూరంగా ఉండటం గుండె ఆరోగ్యానికి చాలా మంచిది.మధుమేహం, అధిక రక్తపోటు , మూత్రపిండ వ్యాధులు, అలాగే దంత వ్యాధులు గుండెజబ్బులకు ఖచ్చితంగా దారితీస్తాయి. అలాగే అస్థిరంగా రొమ్మునొప్పి, రక్తపోటు అధికమవటం ఇంకా గుండె పని విధానంలో అసాధారణంగా ఉండటం లాంటివి కనిపించగానే ఖచ్చితంగా వైద్యున్ని సంప్రదించాలి.దేశంలో గుండె సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారు. గుండె సంబంధిత వ్యాధుల వల్ల చాలా మంది మరణిస్తున్నారు.వేళకు ఆహారం తీసుకోకపోవడం, వ్యక్తిగత, వృత్తిపరమైన ఒత్తిళ్లు ఇంకా తగినంత వ్యాయమం లేకపోవడం వంటివి గుండె పనితీరును మందగింపజేస్తున్నాయి. అలాగే రక్తనాళాల్లో కోలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోవడం కూడా గుండె పనితీరును ప్రభావితం చేస్తోందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ఇంకా ఆరోగ్యంగా ఉండాలంటే ఖచ్చితంగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.సాధారణంగా చేపలు ఎక్కవగా తినేవారిలో గుండె సంబంధిత వ్యాధులు తక్కువగా వస్తాయని అంటున్నారు వైద్య నిపుణులు. చేపల్లో ఉండే ఒమేగా3 కొవ్వు ఆమ్లాలు గుండె పనితీరును బాగా మెరుగుపరుస్తాయి.అలాగే ఆకు కూరలు గుండెకు చాలా మంచిది. క్యాన్సర్ వంటి రోగాలను కూడా దరిచేరనివ్వవు. పాలకూర, కొత్తమీద, ర్యాడిష్ మొదలైన వాటిలో కొవ్వు శాతం తక్కువ ఉండటంతో పాటు ఫోలిక్ యాసిడ్, మెగ్నీషియం, కాల్షియం ఇంకా పోటాషియం ఎక్కువగా లభిస్తాయి. ఇవి గుండె పనితీరును మెరుగు పర్చడంలో బాగా సహాయపడతాయి.ప్రతి రోజూ ఆహారంలో భాగంగా ఇవి తీసుకునేవారికి మిగిలిన వారితో పోలిస్తే హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు 11 శాతం తక్కువగా ఉంటాయి.

## మోకాళ్ళ నొప్పులు తగ్గాలంట..?

ఇప్పుడు చెప్పే లడ్డూను రోజుకు ఒకటి తింటే మనం చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే ఈ లడ్డూలను పిల్లల దగ్గర నుండి పెద్దల వరకు ఎవరైనా కూడా తినవచ్చు.ఈ లడ్డూలను తినడం వల్ల ఎముకలు, దంతాలు చాలా ధృడంగా తయారవుతాయి.అలాగే కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు తగ్గుతాయి.ఇంకా క్యాల్షియం లోపంతో బాధపడే వారు ఈ లడ్డూలను తినడం వల్ల క్యాల్షియం లోపం తగ్గడంతో పాటు మళ్ళీ రాకుండా ఉంటుంది. అలాగే ఈ లడ్డూలను తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి కూడా బాగా పెరుగుతుంది. అలాగే అనారోగ్య సమస్యలు కూడా మన దరి చేరకుండా ఉంటాయి.ఇంకా రక్తహీనత సమస్య తలెత్తకుండా ఉంటుంది. అలాగే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ఉంటాము.పిల్లలకు ఈ లడ్డూలను ఇవ్వడం వల్ల వారిలో ఎదుగుదల కూడా చాలా చక్కగా ఉంటుంది.ఇంకా అంతేకాకుండా అ లడ్డూలను తినడం వల్ల రక్తపోటు కూడా ఈజీగా అదుపులో ఉంటుంది.అలాగే శరీరంలో ఇన్ ప్లామేషన్ కూడా తగ్గుతుంది. స్త్రీలు ఈ లడ్డూలను తినడం వల్ల వారికి నెలసరి సక్రమంగా వస్తుంది. ఇంకా అంతేకాకుండా చర్మం ఇంకా జుట్టు ఆరోగ్యం కూడా బాగా మెరుగుపడుతుంది. ఇక మన ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేసే ఈ లడ్డూలను తయారు చేయడం కూడా చాలా సులభం. కేవలం రెండంటే రెండు పదార్థాలతో మనం ఈ లడ్డూలను తయారు చేసుకోవచ్చు. ఇక క్యాల్షియం లోపాన్ని నివారించే ఈ లడ్డూలను ఎలా తయారు చేసుకోవాలి.. వాటి తయారీకి కావల్సిన ఆ రెండు పదార్థాలు ఏమిటి? వంటి పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఈ లడ్డూలను తయారు చేసుకోవడానికి మనం నువ్వులను ఇంకా ఖర్జూరాలను ఉపయోగించాల్సి ఉంటుంది.ఈ రెండు కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసేవే. వీటిలో మన శరీరానికి అవసరమయ్యే చాలా పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. వీటితో లడ్డూలను తయారు చేసి తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు.

# బీఆర్ఎస్‌కు భారీ ఎదురుదెబ్బ తిరుమలయాపల్లిలో బలపడుతున్న కాంగ్రెస్



**రాయపర్తి (జై భీమ్ న్యూస్)**

తిరుమలయాపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభావం రోజు రోజుకు బలపడుతూ ఉండగా బీఆర్ఎస్‌కు మరోసారి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. గ్రామంలో రాజకీయంగా ప్రభావశీలురైన బీఆర్ఎస్ మాజి 3వ వార్డ్ సభ్యురాలు బొమ్మరా అనిత,తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానిక రాజకీయాల్లో హీట్ పెంచింది. ఎమ్మెల్యే గారి సూచనల మేరకు జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాశం నరోత్తమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మరా అనితకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఘన స్వాగతం పలికారు. బొమ్మరా అనితతో పాటు శీల మంగమ్మ,బొమ్మరా సరిత బక్క రజిత, బొమ్మరా రాజమ్మ, సుదగాని యాకమ్మ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ తాజా చేరికలతో తిరుమలయాపల్లి రాజకీయాల్లో పెద్ద ఎత్తున మార్పులు చోటుచేసుకోనున్నాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలు మరింత బలపడుతున్నాయని స్థానిక కాంగ్రెస్ నాయకులు నమ్ముతున్నారు. తాజాగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు చూస్తుంటే తిరుమలయాపల్లి కాంగ్రెస్ బలోపేత దిశగా వేగంగా పయనిస్తోందని స్పష్టమవుతోంది

# ప్రజాసేవ కోసం పరితపిస్తున్న నిండు విశ్వాసంతో ప్రజల కోసం పనిచేస్తాను

**అప్పుడు ఇప్పుడు ఎప్పుడు ప్రజాసేవకోసమే పాటుపడాలి**
**నాకన్న యోగ్యులు ఎంతోమంది ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే భాగ్యం కలిగింది**
**గ్రామ సేవలో గ్రామ అభివృద్ధిలో పాలు బాగాస్తున్ని కావాలని కోరుకుంటున్న**
**కాలనీ ఆశయాలకు కట్టుబడి పనిచేస్తా**
**వార్డ్ నెంబర్‌గా గెలిపించి దీవించండి మీ రుణం తీర్చుకుంటా**
**నాయకునిగా కాకుండా సేవకునిగా పనిచేస్తా**
**జూనియర్ బరిగెల శివ బిఆర్ఎస్ 13 వార్డు అభ్యర్థి**

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు గ్రామంలో 13 వ వార్డు మెంబర్ గా నామినేషన్ దాఖలాలు చేసుకుని 13వ వార్డు ప్రజల ఆశీర్వాదం కోసం పరితపిస్తూ ఎంతగానో ఆధారపడి ఉన్నానని తెలియజేయుటకు ఎంతో గర్వపడుతున్నాను.జూనియర్ బరిగెల శివ తండ్రి వెంకటస్వామి ఐనవోలు నుండి మొట్టమొదటిసారి రాజకీయ ప్రస్థానంలో అడుగు పెట్టాలని కుటుంబ సమేతంగా నిర్ణయించుకున్నాను.గ్రామంలో ఎంతో పరిణితి చెందిన వాళ్ళు, ఎంతో అభివృద్ధి చెందిన వాళ్ళు,ఎంతో పరిజ్ఞానం కలిగిన వాళ్ల నాకన్నా ఎక్కువ శాతం ఉన్నప్పటికీ 13వ వార్డులో వార్డ్ మెంబర్ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం దక్కినందుకు గర్వంగా అనుభూతి పొందుతున్నానని తెలియజేస్తున్నాను. బిఆర్ఎస్ అభ్యర్థిగా 13 వ వార్డు మెంబర్గా పోటీలో నిలుస్తున్నందున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో పాటు మేధావులు ప్రజలు విద్యార్థి నాయకులు గ్రామ అభివృద్ధి కోసం పరితపించే పెద్ద మనుషులు రాజకీయంలో పరిణితి చెందిన వ్యక్తులు పార్టీలకతీతంగా నన్ను గెలిపించాలని విశ్వాసంతో వేడుకుంటున్నాను. గర్వం అనే పదానికి ఎక్కడ అవకాశం కల్పించకుండా వార్డు అభివృద్ధితోపాటు గ్రామ అభివృద్ధి కోసం 13వ వార్డు ప్రజలుగా మీరు సూచించిన అభిప్రాయాల మేరకు సహకరిస్తూ పనిచేయుటకు సర్వదా శిరస్సు వంచి కొనసాగుతానని నిండు మనసు మీద ప్రమాణం చేసి తెలుపుతున్నాను. నన్ను దీవించండి నన్ను గెలిపించండి మీ సేవకునిగా పని చేయించుకోండి. నా జీవిత ప్రయాణంలో జర్నలిజం వృత్తిలో భాగంగా ఎన్నో సమస్యల మీద పోరాటం చేసిన అనుభవం కలిగి ఉన్నప్పటికిని సేవలో మాత్రం ఎంతో సున్నితమైన మనస్తత్వాన్ని కలిగి వార్డు అభివృద్ధి కోసం ఒకవైపు జర్నలిజం వృత్తితో పాటు మరోవైపు ప్రజాసేవకు నిష్ణాతునై కట్టుబడి పని చేయడానికి సంసిద్ధంగా ఉన్నాను వంద రూపాయల బాండ్ పేపర్ల మీద లిఖిత పూర్వకమైన ప్రమాణాలు చేసే



అంత దుర్మార్గపు రాజకీయాల స్థితికి నేను దిగజార లేకపోయినప్పటికీ వార్డు ప్రజలుగా మీ మాటే నా మాట మీ అభివృద్దే నా అభివృద్ధి అనుకుంటూ మెజారిటీ ప్రజల ఆశయాల మేరకు ఆలోచనల మేరకు అభివృద్ధి మేరకు మన ఊరు అభివృద్ధి నా జీవిత లక్ష్యంగా భావిస్తూ మీ మాటకు కట్టుబడి కొనసాగుతానని నన్ను గెలిపించ గలనందులకు ప్రతి ఒక్కరూ భారంగా కాకుండా ప్రేమతో అభిమానించి ఆదరించి సాయపడడానికి కోరుతున్నాను.


## సీతాఫలం తింటున్నారా?

**ఐతే ఈ విషయాలు తెలుసుకోవాలి**

సీతాఫలం. ఈ పండ్లలో విటమిన్లు, లవణాలు అధికంగా ఉంటాయి. సీతాఫలం మీగడలాంటి గుజ్జుతో, ప్రత్యేక రుచితో నోరూరిస్తుంది. ఎన్నో పోషక విలువలను శరీరానికి అందించే సీతాఫలం గురించి తెలుసుకుందాము. సీతాఫలంలో కొవ్వు ఏ మాత్రం ఉండదు. ఒక్కో సీతాఫలంలో 200 క్యాలరీల వరకు శక్తి ఉంటుంది. నీరసంగా ఉన్నప్పుడు ఈ పండ్లను తిన్నట్లయితే శరీరానికి కావాల్సినంత గ్లూకోజ్ లభిస్తుంది.ఈ పండు తింటుంటే కండరాలు బలోపేతమై బలహీనత, సాధారణ అలసటను దూరం చేస్తుంది. వాంతులు, తలనొప్పికి విరుగుడుగా పనిచేస్తుంది. చర్మ వ్యాధులకు మంచి మందుగా ఉపయోగపడుతుంది. సీతాఫలం ప్రతిరోజూ తింటుంటే జుట్టు నల్లగా ఆరోగ్యంగా మెరుస్తుంది, కుదుళ్లకు దృఢత్వానిస్తుంది.పేగుల్లో వుండే హెల్మింత్స్ అనే నులిపురుగుల నివారణలో సీతాఫలం ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ పండు గుజ్జు అల్సర్లపై చక్కటి మందులాగా పనిచేసి ఉపశమనాన్నిస్తుంది.త్రిదోష నివారిణిగా శరీరంలో వుండే వాత, పిత్త కఫ దోషాన్ని తగ్గించడంలో ప్యూరిఫైర్‌గా పనిచేస్తుంది. ఆస్తమా ఉన్నవారు మాత్రం ఈ సీతాఫలంను తీసుకోకూడదు. మధుమేహం ఉన్నవారు తినకూడదు. ఎక్కువగా పండిన పండును తింటే గ్లూకోజ్ శాతం ఎక్కువగా ఉండి, చక్కెర వ్యాధిగ్రస్తులకు హాని చేస్తుంది. లివర్ వ్యాధితో, మూత్రపిండాల వ్యాధితో బాధపడేవారు సైతం ఈ సీతాఫలానికి దూరంగా ఉండాలి.

# కళ్ళకలక వస్తే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రస్తుతం ఎక్కడ చూసినా కూడా కళ్ల కలక కలకలం సృష్టిస్తోంది. ఈ వ్యాధి దెబ్బకి అందరూ భయపడిపోతున్నారు. ముఖ్యంగా చాలా తొందరగా ఈ వ్యాధి అందరికీ సోకుతోంది. అయితే ఈ కళ్ల కలక ఎలా వ్యాపిస్తుంది ఇది వచ్చినపుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న విషయం చాలామందికి తెలియదు. కళ్ల కలక వైరస్ లేదా బ్యాక్టీరియా అలర్జీ కారణంగా వస్తుంది. ఇది ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాప్తి చెందుతుంది. ముఖ్యంగా గుంపులు గుంపులుగా ఉండే ప్రదేశాల్లో ఈ కళ్ల కలక వ్యాధి అధికంగా వ్యాప్తి చెందేందుకు అవకాశాలు ఉన్నాయి.? కళ్లకలకలు వాతావరణ పరిస్థితుల్లో మార్పు కారణంగా వస్తాయి. ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తి నుంచి ఆ వైరస్ ఇతర వ్యక్తులకు కంటి స్రావాలు, చేతుల ద్వారా చేరుతుంది. ఎక్కువ శాతం చేతులు కళ్లలో పెట్టుకోవడం ద్వారా సోకుతుంది. ఒక వ్యక్తి ముక్కులో లేదా సైనస్‌లో ఉండే వైరస్, బ్యాక్టీరియా ఇతరుల కళ్లలోకి చేరడం ద్వారా ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. కాంటాక్ట్ లెన్స్ వినియోగించే అలవాటు ఉన్నవారు వాటిని సక్రమంగా శుభ్రం చేసుకోవాలి. సరైన లెన్స్ వాడకపోవడం వల్ల కూడా కళ్ల కలక రావచ్చు. బ్యాక్టీరియా, వైరస్ వల్ల వేగంగా ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తాయి. రసాయనాలు, వాహనాల పొగ, సౌందర్య ఉత్పత్తుల వాడకం వల్ల కూడా వ్యాపిస్తాయి. అలర్జీ, దుమ్ము ధూళి, పెంపుడు జంతువులు, పూల పుప్పొడి ద్వారా వచ్చే అవకాశం ఉంది. సాధారణంగా నాలుగు నుంచి ఏడు రోజులపాటు ఇది ఉంటుంది. కళ్లు ఎర్రగా మారి నీరు కారడం, మండిపోవడం, కళ్లల్లో దురద, చికాకుగా ఉండడం, పుసులు కట్టి అంటుకుపోవడం, చిన్న పిల్లల్లో స్వల్పంగా జ్వరం వచ్చే అవకాశం. ఒక కన్ను లేదా రెండు కండ్లు ఎర్రగా మారడం. నల్లటి అద్దాలు పెట్టుకుంటే లక్షణాల నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది. వేడిచేసి చల్లార్చిన నీటితో కళ్లు శుభ్రం చేసుకోవాలి. కంటి సమస్యలు రాకుండా ఉండేందుకు యాంటిబయాటిక్స్ చుక్కల మందులు వాడాలి. కాంటాక్ట్ లెన్స్ పెట్టుకునేవారు వాటిని మానేయాలి. వైరస్ వల్ల కలిగే సమస్య ఒకట్రెండు వారాల్లో తగ్గిపోతుంది. బ్యాక్టీరియాతో సమస్య ఏర్పడితే మెడిసిన్ కచ్చితంగా తీసుకోవాలి.



జై భీమ్ POWER OF PEOPLE



# మల్లు భట్టి విక్రమార్క ఇంట్లో చిరంజీవి, నాగార్జున

తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అగ్ర నటులు చిరంజీవి, అక్కినేని నాగార్జున తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో ఆయన అధికారిక నివాసం ప్రజా భవన్ లో భేటీ అయ్యారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు వారిని ప్రభుత్వం తరపున భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎంను కలిసేందుకు చిరంజీవి, నాగార్జున వెళ్లారు. ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి భట్టి విక్రమార్క మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో కీలకమని ఆయన అన్నారు. "మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని తెలంగాణ వైపు ఆకర్షిస్తాం. ఈ సదస్సులో మొత్తం 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులను, ప్రముఖులను ఆహ్వానించాం" అని వివరించారు. ఈ సమ్మిట్‌కు వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు హాజరవుతారని భట్టి తెలిపారు. "ముఖ్య అతిథులకు ఎలాంటి రవాణా సమస్య రాకుండా చూసుకుంటాం. అవసరమైతే ప్రత్యేక విమానం కూడా ఏర్పాటు చేస్తాం. గతంలో ఎన్నడూ జరగని విధంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. చిత్ర పరిశ్రమ నుంచి ప్రముఖులు హాజరుకావడం సమ్మిట్‌కు మరింత శోభను తెస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## మెగా ఫ్యాన్స్‌కు మరో ట్రీట్.. వినసొంపైన 'శశిరేఖ' పాట వచ్చేసింది!



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు' (%మీ+%) నుంచి చిత్ర బృందం మరో అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా నుంచి తాజాగా 'శశిరేఖ' అనే రెండో పాటను విడుదల చేశారు. ఇప్పటికే రిలీజైన 'మీసాల పిల్ల' పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచిన నేపథ్యంలో, రెండో పాటపై నెలకొన్న అంచనాలను అందుకుంటూ ఈ గీతం శ్రోతలను ఆకట్టుకుంటోంది. వినడానికి ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న ఈ మెలోడీకి భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చారు. ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం పాటకు ప్రాణం పోసింది. ఈ గీతాన్ని భీమ్స్‌తో కలిసి ప్రముఖ ఫోక్ సింగర్ మధుప్రియ ఆలపించారు. భాను మాస్టర్ కొరియోగ్రఫీ అందించగా, ఇందులో చిరంజీవి, నయనతార సంప్రదాయ వస్త్రధారణలో చాలా అందంగా కనిపించారు. వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేశ్ మరో కీలక పాత్రలో నటిస్తున్నారు. కేథరిన్ థ్రెసా మరో కథానాయిక. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వరుస అప్‌డేట్లతో సినిమాపై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి.

## ఫ్యామిలీ మ్యాన్ సీజన్-4పై క్లారిటీ ఇచ్చిన రాజ్ నిడిమోరు




ప్రముఖ వెబ్ సిరీస్ 'ది ఫ్యామిలీ మ్యాన్' మూడో సీజన్‌తో అద్భుతమైన స్పందన అందుకుంటున్న దర్శక ద్వయం రాజ్ నిడిమోరు, కృష్ణ డీకే.. 4వ సీజన్‌పై కీలక అప్‌డేట్ ఇచ్చారు. సీజన్ 3 ఒక ఉత్కంఠభరిత క్లైమాక్స్ తో ముగియడంతో, నాలుగో సీజన్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో, "మాకు ఒక పెద్ద ప్లాన్ ఉంది. ఇది కథ మధ్యలో ఒక పాజ్ మాత్రమే" అని రాజ్ నిడిమోరు స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా తర్వాతి సీజన్‌ను తీసుకురావాల్సి ఉంటుందని కృష్ణ డీకే అన్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్ 3'లో హీరో శ్రీకాంత్ తివారీ (మనోజ్ బాజ్‌పేయ్) పాత్రకు ధీటుగా విలన్ రుక్మా (జైదీప్ అహ్లావత్) పాత్రను తీర్చిదిద్దిన విధానంపై దర్శకులు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సీజన్‌లో ప్రధాన సంఘర్షణ ఒక 'ఫ్యామిలీ మ్యాన్'కు, అయిష్టంగా ఫ్యామిలీ మ్యాన్‌గా మారిన మరో వ్యక్తికి మధ్య జరుగుతుందని తెలిపారు. డ్రగ్ లార్డ్ అయిన రుక్మా, తన గర్ల్‌ఫ్రెండ్ మరణం తర్వాత అనుకోకుండా ఒక పిల్లాడికి తండ్రిగా మారాల్సి వస్తుంది. పీటీఐతో మాట్లాడుతూ, "రుక్మా తాను ఫ్యామిలీ మ్యాన్ అని అనుకోడు, ఆ బాధ్యతను ఇష్టపడడు. అది అతనిపై బలవంతంగా రుద్దబడుతుంది" అని రాజ్ వివరించారు. ఈ సీజన్‌లో ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి చర్చలకు సంబంధించిన మిస్టరీని ఛేదించే పనిలో శ్రీకాంత్ ఉంటాడు. అదే సమయంలో తన గర్ల్‌ఫ్రెండ్ మరణానికి శ్రీకాంతే కారణమని భావించిన రుక్మా, అతని కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటాడు. మొదటి సీజన్ 2019లో, రెండో సీజన్ 2021లో రాగా, మూడో సీజన్ కోసం ప్రేక్షకులు దాదాపు నాలుగేళ్లు ఎదురుచూడాల్సి వచ్చింది. ప్రస్తుతం ఈ సిరీస్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమ్ అవుతోంది.



# నా హోటల్ రూంలో ఒక ఆత్మ కనిపించింది

## కృతి శెట్టి సంచలన వ్యాఖ్యలు

యువ కథానాయిక కృతి శెట్టి తనకు ఎదురైన ఓ వింత అనుభవాన్ని పంచుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. తాను నటిస్తున్న కొత్త సినిమా షూటింగ్ ప్రారంభం కావడానికి సరిగ్గా ముందు రోజు రాత్రి, తన హోటల్ గదిలో ఒక ఆత్మను చూశానని ఆమె వెల్లడించారు. తమిళ నటుడు కార్తి హీరోగా, నలన్ కుమారస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వా వాత్తియార్' చిత్రంలో కృతి శెట్టి నటిస్తున్నారు. ఈ సినిమాలో ఆమె ఆత్మలతో మాట్లాడే ఒక జిప్సీ యువతి పాత్రను పోషిస్తున్నారు. ఈ పాత్ర గురించి మాట్లాడుతూ, "ఈ సినిమా షూటింగ్ మొదలవడానికి ముందు రోజు రాత్రి నాకో వింత అనుభవం ఎదురైంది. మా అమ్మతో కలిసి హోటల్ గదిలో ఉన్నప్పుడు ఒక ఆత్మ రూపాన్ని చూశాను. మేం లైట్ వేయగానే పెద్ద శబ్దం వచ్చి అది మాయమైంది. ఆ ఆత్మ నాకు సహాయం చేయడానికి వచ్చిందో లేక పాత్ర కోసం నేను చేస్తున్న సాధన వల్ల వచ్చిందో తెలియదు" అని కృతి తెలిపారు. తనకు మొదటి నుంచి ఆత్మలపై నమ్మకం ఉందని ఆమె పేర్కొన్నారు. "నేను తుళు సంప్రదాయానికి చెందినదాన్ని. మేము మా పూర్వీకులను దేవతలుగా పూజిస్తాం. వారు ఎప్పుడూ మమ్మల్ని కాపాడుతూ ఉంటారని నమ్ముతాం. ఇప్పుడు ఈ ఘటనతో ఆ నమ్మకం మరింత బలపడింది" అని వివరించారు. ఈ అనుభవం వల్ల సినిమాలో తాను పోషిస్తున్న పాత్రపై మరింత నమ్మకం కలిగిందని, నటనలో అది తనకు బాగా ఉపయోగపడిందని కృతి శెట్టి అన్నారు. ఈ చిత్రంలో కార్తి పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండగా, సత్యరాజ్, రాజ్ కిరణ్, ఆనంద్ రాజ్, కరుణాకరన్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM